ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.11.2024 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు నుంచి యాదాద్రిని అన్ని అధికారిక రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి, ఆలయ నిర్వహణ పర్యవేక్షణకు యాదగిరిగుట్ట ఆలయ బోర్డు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.
2. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్ చౌహన్ ఆదేశించారు.
3. చెరుకు రైతులు పూర్వ వైభవం సంతరించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్య , ఆరోగ్య, శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.
4. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కులగణన సర్వే అనుమానాలు , లోపాలు లేకుండా జరిగే విధంగా ప్రజలు సహకరించాలని తెలంగాణ బిసి కమిషన్ విజ్ఞప్తి చేసింది.

**YADAGIRIGUTTA:** ఈరోజు నుంచి యాదాద్రిని అన్ని అధికారిక రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆలయాభివృద్ధికి, ఆలయ నిర్వహణ పర్యవేక్షణకు యాదగిరిగుట్ట ఆలయ బోర్డు ఏర్పాటు చేస్తామని కూడా ఆయన ప్రకటించారు. ఈరోజు యాదగిరిగుట్టలో ఆలయ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణను పూర్తిచేసేందుకు త్వరితగతన చర్యలు తీసుకోవాలని అవసరమైన నిధులు కేటాయించాలని ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా ఒక ఆలయ బోర్డ్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా ముఖ్యమంత్రి చెప్పారు . బోర్డు ఏర్పాటుకు క్షుణ్ణంగా ప్రణాళిక వేయడం అవసరమని టీటీడీ మాదిరిగా ఒక పాలన వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ఆలయ గోశాలలో గోరక్షణ కోసం ఒక ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని మరింత మెరుగైన సంరక్షణ పర్యవేక్షణ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు . విమాన గోపురం బంగారు తాపడం పనిని త్వరగా పూర్తిచేయాలని , త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు

ముందుగానే ఈ పని పూర్తి చేయాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతకుముందు ఈ ఉదయం తన కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి తన జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మంత్రులు కొండా సురేఖ , ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారులు వేమ నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి ప్రాతికార సంస్థ వైస్ చైర్మన్ కిష న్ రావు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

PN

<u>ADD YADAGIRIGUTTA:</u> యాదగిరిగుట్ట పేరు యాదాద్రిగా మార్చిన దాదాపు దశాబ్ద కాలం అనంతరం మళ్లీ పాత పేరు యాదగిరి గుట్ట ప్రాచుర్యంలోకి రానున్నది . ఈరోజు నుంచే ఈ పేరు మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు . 2015లో అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు శ్రీ చిన్న జీయర్ స్వామి సూచన మేరకు యాదగిరిగుట్ట పేరు యాదాద్రిగా మార్చారు. జిల్లా పేరు కూడా యాదాద్రి భువనగిరిగా పెట్టడం అప్పుడే జరిగింది.

PN

<u>CM MUSI:</u> యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలో సంగెమ్ గ్రామం నుంచి మూసి పునర్జీవ సంకల్ప పాదయాత్రలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండున్నర కిలోమీటర్ల మేరకు ఒక పాదయాత్ర నిర్వహించారు. సంగెం నుంచి పాదయాత్రను ప్రారంభించి ఆయన రైతులు , ఇతర గ్రామస్తులతో కలిసి మూసీ నది కుడి ఒడ్డున భీమ లింగం వరకు పాదయాత్ర జరిపారు . నది పునరుద్ధరణకు మద్దతు కూడగట్టేందుకు ఆయన ఈ యాత్ర జరిపారు.

PTC, YB

<u>SANGAREDDY CANE:</u> చెరుకు రైతులు పూర్వ వైభవం సంతరించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్య , ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని రాయికోడ్ మండలం మాటూరు లో గోదావరి గంగ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ చెరుకు రైతులకు మేలు జరిగేలా ఎస్సీఈఆర్టీ నిబంధనలను అమలు చేస్తున్నామన్నారు. చక్కెర ఫ్యాక్టరీ 250 కోట్ల రూపాయలతో నిర్మించగా , ఫ్యాక్టరీలో ప్రత్యక్షంగా 300 మందికి ఉద్యోగాలు వస్తా యన్నారు. ఇథనాల్ పరిశ్రమ తో పాటు పవర్ ప్లాంట్ నిర్మిస్తున్నారన్నారు. చెరుకు రైతులు అధికంగా ఉన్న

రాయికోడ్, నారాయణఖేడ్, రేగోడు, మునిపల్లి, అల్లాదుర్గ్, జహీరాబాద్, శంకరంపేట ప్రాంతాల చెరుకు రైతులకు శుభపరిణామం అని అన్నారు.

PTC, SANGAREDDY

**WISHES:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈరోజు ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్రమో దీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , అనేకమంది మంత్రులు, పార్లమెంట్ సభ్యులు , శాసనసభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. రేవంత్ రెడ్డికి ఆరోగ్యవంతమైన సుదీర్ఘ జీవితం లభించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించగా , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఆయనకు శుభాభినందనలు తెలియజేశారు.

DESK

CIVIL SUPPLIES: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని మార్కెట్ కమిటీని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్ చౌహన్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన సూచించారు. సెంటర్ నిర్వాహకులు సరిగ్గా పని చేయడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో భాగంగా రామాయంపేట మార్కెట్ కమిటీని తనిఖీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర సివిల్ సప్లైకమిషనర్ తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు హరికృష్ణ, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

PTC, MDK

KHAMMAM: తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ఈనెల 14న నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఈ రోజు భట్టి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మధిరలో పర్యటించారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ నిర్వహణ గణనీయంగా పెంచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని , ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ అనే కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టాలని ఆదేశించారు.

PTC, KMM

**KTR:** ప్రతిపక్ష నాయకులను నిర్బంధించడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటు అయిపోయిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆరోపించారు . నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి మూసి పాదయాత్ర సందర్భంగా BRS నాయకులను నిర్బంధించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎటువంటి కార్యక్రమం జరుగుతున్న ప్రతిపక్ష సభ్యులు , కార్యకర్తలను నిర్బంధించడం అలవాటైపోయిందని ఆయన ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్షం ముఖ్యమైన సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. అరెస్టు చేసిన టిఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

PN

BC COMMISSION: సమగ్ర కులాల సర్వే ప్రశాంతంగా ఎటువంటి అనుమానాలు లేకుండా జరిగే విధంగా ఒక మంచి వాతావరణాన్ని సృష్టించడానికి అందరూ ప్రయత్నించాలని , అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ విభేదాలకు అతీతంగా సహకరించాలని బీసీ కమీషన్ పిలుపునిచ్చింది. బీసీ కమిషన్ వద్ద సొంతంగా యంత్రాంగం, సిబ్బంది లేనందున ఈ సమగ్ర సర్వేకు ఒక ప్రభుత్వ డిపార్ట్మెంట్ కు అప్పగించాలని బీసీ కమిషన్ కోరితేనే ప్లానింగ్ శాఖ కు అప్పగించడం జరిగిందని కమీషన్ తెలియచేసింది. ఎన్యుమరేటర్స్ ఏ రోజు ఏ ప్రాంత కుటుంబాలకు వెళతారో స్పష్టంగా ముందస్తు ఆ కుటుంబాలకు సమాచారం అందించే విధంగా సూపర్ వైజర్ లు , పై అధికారులు ప్రయత్నించి కనీసం ఒకరోజు ముందే ఆ సమాచారాన్ని అందించాలి , ప్రజలు కూడా సరైన సమాచారాన్ని అందిస్తేనే బీసీల అసలు సంఖ్య , విద్య, ఆర్థిక, సామాజిక, రంగాలలో ఉన్న వెనుకబాటుతనం తెలుస్తుందనీ కమీషన్ చెప్పింది.

PN

NIRMAL: నిషేధిత మత్తుపదర్థాలను సంపూర్ణంగా నిర్మూలించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఈరోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె మత్తు పదార్థాల నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

PTC, NRML

SANGAREDDY: సరైన తేమశాతంతో   సిసిఐ కొనుగోలు కేంద్రాలకూ పత్తిని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రైతులకు సూచించారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం లోని నాగ్వార్  లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి  ప్రారంభించారు.

PTC, SANGAREDDY

WANAPARTHY: వనపర్తి జిల్లాలో 25 కోట్ల  రూపాయల అంచనా  వ్యయంతో హాకీ టర్ఫ్ కోర్టు , స్విమ్మింగ్ పూల్, మినీ స్టేడియం నిర్మాణం చేసి క్రీడా   రంగాన్ని  అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలనీ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి స్పోర్ట్ అథారిటీ ఇంజనీరింగ్ అధికారులను  ఆదేశించారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్  , వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ స్కూల్ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.

PTC, WNP

IIT SANGAREDDY: ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్యం   , శ్రేయస్సును కాపాడేందుకు సమగ్ర విద్యా విధానం పై 9 , 10 తేదీలలో రెండు రోజులపాటు జరగనున్న జాతీయ సదస్సుకు హైదరాబాద్ ఐఐటి వేదిక కానుంది. సదస్సు ముఖ్య ఉద్దేశం పై హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బి.ఎస్ మూర్తి విలేకరులతో మాట్లాడారు. సదస్సును కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహకారంతో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నామని అన్నారు.

PTC, SANGAREDDY

BHADRACHALAM:  పోలీస్ శాఖలోని అధికారులు సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు    , మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగా ఇకపై ప్రతి శుక్రవారం యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని భద్రాచలం కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈరోజు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో   పోలీస్ అధికారులు  సిబ్బందికి యోగా తరగతులను ఏర్పాటు చేశారు.

PTC, KOTHAGUDEM

**YADAGIRIGUTTA:** Chief Minister Revanth Reddy announced that the State government will establish the Yadagirigutta Temple Board to oversee the progress and development of Sri Lakshminarasimha Swamy Temple on Yadagirigutta in Yadadri Bhuvanagiri district. During a review meeting with temple officials at Yadagirigutta today, the Chief Minister called for swift action on pending land acquisitions crucial for temple development and instructing officials to allocate necessary funds. The Chief Minister also instructed authorities to take necessary steps toward forming temple board, modelled on the Tirumala Tirupati Devasthanams (TTD). The Chief Minister emphasised the importance of thorough planning for the board's establishment, aiming to provide it with a governance structure comparable to that of the TTD. He directed officials to draft a special policy for cow protection in the temple’s Goshala, and encouraged the use of technology for enhanced care and monitoring. Additionally, the Chief Minister urged the expedited completion of the gold plating for the Vimana Gopuram and instructed officials to finish these works before the upcoming Brahmotsavam festival. Earlier in the day, the Chief Minister along with his family offered prayers to Sri Lakshminarasimha Swamy on the occasion of his birthday. Ministers Konda Surekha, Uttam Kumar Reddy, Tummala Nageswara Rao, Ponnam Prabhakar, Komatireddy Venkat Reddy, MP Chamala Kiran Kumar Reddy, Government Advisers Vem Narender Reddy and Srinivasa Raju, MLAs, Chief Secretary to the Government Shanti Kumari, Yadagirigutta Temple Development Authority Vice Chairman Kishan Rao, District Collector Hanumantha Rao, and other officials participated in the review meeting. PN 23

**WISHES:** Birthday greetings poured in for Chief Minister Revanth Reddy as he celebrated his special day today. Prime Minister Narendra Modi, Andhra Pradesh Chief Minister Chandrababu Naidu, and several ministers, MPs, and MLAs extended their heartfelt messages. Prime Minister Modi said he pray for his long and healthy life. Andhra Pradesh Chief Minister Chandrababu Naidu and Deputy Chief Minister Pawan Kalyan and other Congress party leaders also conveyed wishes. DESK 7



**PREZ-VIGILANCE**: President Droupadi Murmu today expressed confidence that government's policy of "Zero Tolerance Against Corruption" will eradicate corruption from its roots. She said that integrity and discipline are considered the ideals of life in Indian society. The President was addressing an event marking Vigilance Awareness Week 2024 of the Central Vigilance Commission (CVC) in New Delhi. She said corruption is a disease which must be eliminated at its root. President Murmu said government has taken several initiatives to tackle corruption. She cited Direct Benefit Transfer scheme, e-Marketplace, and Economic Offenders Act as some of these measures. The President said that prompt legal action against corrupt persons is extremely important. She said delay in action or weak action encourages unethical persons. President Murmu said, corruption is not only an obstacle to economic progress but it also reduces the amount of trust in the society. NSD 13

**KARMAYOGI:** The Union Government today said that Karmayogi Saptah, a National Learning week initiative has achieved unprecedented impact by conducting over 38 Lakh hours of

Transformative Learning Drive. The Union Ministry of Personnel, Public Grievances and Pensions said in a statement that this initiative saw over 45 lakh course enrolments. The week which was observed from 19th to 27th of October this year saw 4.3 lakh participants dedicating at least four hours to learning. Nearly 37 thousand Group A officers, along with many senior officials, prioritized professional development. NSD 8

**KTR:** Bharat Rashtra Samithi (BRS) working president KT Rama Rao today said that the Congress government has developed a habit of detaining the opposition leaders. His comments followed the detention of BRS leaders in Nalgonda district during chief minister's Musi Padayatra. He condemned the act for detaining opposition members ahead of any event. The BRS working president alleged that government is preventing main opposition from bringing major issues to public's attention. He demanded immediate release of detained BRS leaders. Earlier in the day, former MLAs Prabhakar Reddy, Chirumurthy Lingayah and Bhupal Reddy and other leaders were detained by the Nalgonda police. PN 9



**CM-MUSI:** Chief Minister Revanth Reddy held 2.5-km walkathon on the Musi Rejuvenation Sankalp Padayatra from Sangem village in Voligonda Mandal in Yadadri Bhuvangiri district this evening. He started his walk from Sangem for 2.5 km to Bhimalingam trekking with farmers and other villagers along the right bank of Musi river, rallying support for the river's restoration. PTC/YB 5

**BHATTI:** Deputy Chief Minister Bhatti Vikramarka Mallu today gave instructions to officials to start "Nenu - Na Madhira" Clean and Green programme in Madhira constituency on November 14 marking birth anniversary of first Prime Minister Jawahar Lal Nehru. He held a review meeting on Madhira municipality activities with officials concerned at his camp office in Madhira. District Collector Muzammil Khan attended meeting, Municipal Commissioner explained to Deputy Chief Minister about sanitation programme, development works and other activities being taken up in Madhira municipality. Speaking on the occasion, Bhatti Vikramarka said that effective measures should be taken to improve sanitation in Madhira municipality limits and ' Nenu Naa Madhira' clean and green programme should be taken up involving people. PN 11

**ADD YADAGIRIGUTTA:** Nearly a decade after Yadagirigutta was changed to Yadadri, the hill shrine is set to get back its old name. Chief Minister Revanth Reddy directed officials to restore the term Yadagirigutta in official communication as well as general usage from today itself. The name was changed to Yadadri in 2015 after the former Chief Minister K. Chandrasekhar Rao accepted it on the suggestion of Srimannarayana Chinna Jeer Swamy. Name of the district where the hill shrine is located was named Yadadri Bhongir. PN 7

**BC:** The Telangana Commission for Backward Classes urged people to cooperate with officials on the comprehensive BC census survey to begin from tomorrow across the State. In a statement the BC Commission said that the Comprehensive Survey was entrusted to the Planning Department based on the request of the BC Commission. The commission said actual population of BCs, their backwardness in education, economic, social and other fields will be known only if people take all precautions and provide correct information during the survey. The information

provided by household will be helpful to review the present conditions of BCs and to make suggestions for future actions. PN 9

-

-



**IAF:** On completion of 75 years of glorious service to the nation, Regional Examining Board (Training) [REB (T) of Air Force Station celebrated its Platinum Jubilee in Begumpet in Hyderabad today. Air Vice Marshal Rajeev Sharma, Assistant Chief of Air Staff (Education), presided over the function. In his opening Address, Group Captain Naresh Kumar, Commanding Officer REB (T) spoke about the glorious seven decades journey of the unit and about its functioning. To mark this momentous and significant occasion a 'Special Cover' and a commemorative postage stamp of REB (T), issued by Army Postal Service was released by Air Vice Marshal Rajeev Sharma. Today, REB (T) stands as a premier institution within the Indian Air Force, responsible for conducting examinations for all ab initio and in-service trainees across all trades. PN 11

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy instructs authorities look into forming a temple board for Yadadgirigutta Sri Lakshminarasimha swamy temple, modelled on Tirumala Tirupati Devasthanams (TTD). Yadadri to be Yadagirigutta from today.
2. President Droupadi Murmu today expressed confidence that government's policy of "Zero Tolerance Against Corruption" will eradicate corruption from its roots.
3. Deputy Chief Minister Bhatti Vikramarka Mallu ask officials to start “Nenu - Na Madhira” Clean and Green programme in Madhira constituency from November 14.
4. Telangana Commission for Backward Classes urges people to cooperate with officials on comprehensive BC census survey to begin from tomorrow across the State

**ORDER**

YADAGIRIGUTTA – ADD YADAGIRIGUTTA – CM MUSI - PREZ VIGILANCE — WISHES

**BREAK**

BHATTI - KTR – IAF – BC – KARMAYOGI – OTHER ITEMS IF ANY...